క్లుప్తంగా

పూజితకు అభినందన



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన కాకాణి పూజితను నగరంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం సత్కరించారు. ఈ సందర్భంగా ఆమెకు అభినందనలను తెలియజేశారు.

సీఎండీ చేతుల మీదుగా అవార్డులు



నెల్లూరు(వీఆర్సీసెంటర్): స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుపతిలోని ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో సీఎండీ సంతోష రావు చేతుల మీదుగా పలువురు అవార్డులను అందుకున్నారు. నెల్లూరు టౌన్, కోవూరు, కావలి ఈఈలు శ్రీధర్, రమేష్‌చౌదరి, బెనర్జీ, ఏకేనగర్ సబ్ డివిజన్ డీఈఈ అశోక్ వీటిని అందుకున్నారు.

అనధికార మద్యం విక్రేత అరెస్ట్

నెల్లూరు(క్రైమ్): అనధికార మద్యం విక్రయాలపై ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ నెల్లూరు – 1 అధికారులు దాడులను శుక్రవారం నిర్వహించారు. వావిలేటిపాడులోని ఓ చెట్టు వద్ద మద్యాన్ని అక్రమంగా విక్రయిస్తున్న రమణయ్యను అరెస్ట్ చేసి అతని నుంచి తొమ్మిది క్వార్టర్లను స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ ఎస్సై ప్రభాకర్‌రావు, కానిస్టేబుళ్లు రత్నం, రాజాజీ పాల్గొన్నారు.

ఇస్కాన్‌లో కృష్ణ జన్మాష్టమి వేడుకలు నేడు

నెల్లూరు(బృందావనం): ఇస్కాన్ సిటీలోని ఇస్కాన్ మందిరంలో కృష్ణ జన్మాష్టమి వేడుకలను శనివారం నిర్వహించనున్నామని మందిరాధ్యక్షుడు శుఖదేవ్‌స్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు విశేషంగా తరలిరావాలని కోరారు.

విశేషాలంకారంలో చాముండేశ్వరిదేవి



ఇందుకూరుపేట: శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని మండలంలోని గంగపట్నంలో కొలువైన చాముండేశ్వరిదేవి అమ్మవారు విశేషాలంకారంలో దర్శనమిచ్చారు. వివిధ రంగులు, డిజైన్లు గల చీరలను అమ్మవారి మూలవిరాట్టుతో పాటు ఆలయంలో అలంకరించారు. పూజా కార్యక్రమాలను అర్చకులు అనిల్, రామకృష్ణ, కిశోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉభయకర్తలుగా ప్రవాస భారతీయులు నక్కా శ్రీనివాసులు, హేమలత వ్యవహరించారు. అన్నప్రసాదాన్ని మధ్యాహ్నం అందజేశారు. ఉభయకర్తలుగా స్థానికులు సుధాకర్‌రెడ్డి, సుధారాణి దంపతులు వ్యవహరించారు. ఈఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మనుబోలు: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన ఘటన మనుబోలు బైపాస్‌రోడ్డులోని సంజీవయ్య కాలనీ వద్ద జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం మేరకు.. నెల్లూరుకు చెందిన పాతేపి రాజేష్ (34) పనినిమిత్తం గురువారం మనుబోలుకు వచ్చాడు. అర్ధరాత్రి సంజీవయ్య కాలనీ వద్ద రోడ్డు దాటుతున్నాడు. అదే సమయంలో నెల్లూరు నుంచి గూడూరు వైపు వేగంగా వెళ్తున్న కారు ఢీకొట్టింది. దీంతో అతడి తలకు గాయమై అపస్మారక స్థితికి చేరుకున్నాడు. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని చికిత్స నిమిత్తం రాజేష్‌ను గూడూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు శుక్రవారం పోలీసులు తెలిపారు.

శక్తి యాప్‌పై అవగాహన

కొడవలూరు: శక్తి యాప్‌పై మండలంలోని నార్తురాజుపాళెంలో గల శశికాంత్‌రెడ్డి ఫార్మసీ కళాశాలలో పోలీస్ శక్తి టీమ్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ సబ్ డివిజన్ శక్తి టీమ్ ఏఎస్సై సుబ్బరాజు మాట్లాడారు. ఇంటి నుంచే మహిళలు ఫిర్యాదు చేసేందుకు ఈ యాప్ ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన శిక్షలను ఎదుర్కోవాల్సి ఉంటుందని చెప్పారు. ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ హరిభాస్కర్, ప్రవీణ్‌కుమార్, ఏఎస్సైలు శామ్యూల్, రంగయ్య, మహిళా పోలీస్ సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

మువ్వన్నెల రెపరెపలు

నెల్లూరు(క్రైమ్): స్వాతంత్ర్య దినోత్సవాన్ని నగరంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. త్రివర్ణ పతాకాలను ఎగురవేసి వందనం చేశారు.

➾ నగరంలోని చిన్నబజార్, నవాబుపేట, సంతపేట, దర్గామిట్ట, వేదాయపాళెం, బాలాజీనగర్, సౌత్, నార్త్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్లలో మువ్వన్నెల జెండాను ఇన్‌స్పెక్టర్లు చిట్టెం కోటేశ్వరరావు, వేణుగోపాల్‌రెడ్డి, దశరథరామారావు, రోశయ్య, శ్రీనివాసరావు, సాంబశివరావు, వెంకటరెడ్డి, రామకృష్ణ ఎగురవేశారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సిబ్బందికి ప్రశంస పత్రాలను ఎస్పీ కృష్ణకాంత్ అందజేశారు.

నెల్లూరు(బృందావనం): భక్తవత్సలనగర్‌లోని పెన్షనర్స్ సంక్షేమ సంఘ భవనంలో కార్యక్రమాన్ని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్వీఎస్ మూర్తి, కోశాధికారి హజరత్తయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి రఘునాథ్, ఉపాధ్యక్షుడు ఖాశిం, మస్తానయ్య, గోపాల్, కామయ్య, జ్ఞానరత్నం, సుబ్బారావు, కాలేషా, ధనుంజయ పాల్గొన్నారు.

➾ కొండాయపాళెం రోడ్డులోని జనహిత, వాత్సల్య నిరాదరణ బాలల, వృద్ధాశ్రమంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా న్యూరో కన్సల్టెంట్ శ్రీనివాసులురెడ్డి, వ్యాపారవేత్త కూరపాటి వెంకటసతీష్‌చంద్రబాబు హాజరయ్యారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆశ్రమానికి రూ.50 వేల విలువైన మైక్‌సెట్, లౌడ్ స్పీకర్లను అందజేశారు. ఆశ్రమ కార్యనిర్వాహక కార్యదర్శి సాంబశివరావు, ఏపీ హంస జిల్లా అధ్యక్షుడు చేజర్ల సుధాకర్‌రావు, జీవీఆర్‌ఆర్ కళాశాల ప్రిన్సిపల్ రవికుమార్, జనహిత అధ్యక్షుడు రామదండు, ఏపీ ఆర్యవైశ్య బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ జోనల్ కన్వీనర్ ఆంజనేయులు, నగేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

➾ పొదలకూరు రోడ్డులోని జెడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీ వాకర్స్ సంఘ అధ్యక్షుడు చెలంచర్ల భాస్కర్‌రెడ్డి, గౌరవాధ్యక్షుడు మెట్టు సుధాకర్‌రెడ్డి, చెంచయ్య, కార్యదర్శి ఖాజామస్తాన్, వెంకటరమణయ్య, రాజగోపాల్, ప్రసాద్, హర్షవర్ధిని రాణమ్మ, మెట్టు సుజన పాల్గొన్నారు.

నెల్లూరు(బారకాసు): నగరపాలక సంస్థ కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని మేయర్ స్రవంతి, కమిషనర్ నందన్ ఎగురవేశారు. గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విధుల్లో ప్రతిభ కనబర్చిన నగరపాలక సంస్థ పలు విభాగాధిపతులు, ఉద్యోగులు, ప్రజారోగ్య కార్మికులకు ప్రశంసపత్రాలను అందజేశారు. కార్పొరేటర్లు సత్తార్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


జెడ్పీ కార్యాలయంలో..

➾ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో జిల్లాకు చెందిన వివిధ ప్రభుత్వ విభాగాల శకటాలను ప్రదర్శించారు. ఇందులో నగరపాలక సంస్థకు సంబంధించిన శకటానికి ద్వితీయ స్థానం లభించింది. ఈ క్రమంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ చేతుల మీదుగా జ్ఞాపికను కమిషనర్ నందన్ అందుకున్నారు.

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): హరనాథపురంలోని ఇరిగేషన్ జిల్లా కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలను సూపరింటెండెంట్ ఇంజినీర్ దేశినాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జెండాను ఆవిష్కరించిన అనంతరం వివిధ హోదాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రశంసపత్రాలను అందజేశారు. ఎంపైసెక్షన్ ఏఈఈ బాలసుబ్రహ్మణ్యం, ఇరిగేషన్ సర్కిల్ ఎన్జీఓ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు రవికుమార్, అధ్యక్షుడు విజయ్‌కుమార్, సెక్రటరీ రామచంద్రయ్య, కోశాధికారి తాళ్లూరి సుబ్రహ్మణ్యం, స్టేట్ ఉమెన్ వింగ్ అధ్యక్షురాలు స్వర్ణలత, డీఈఈలు గోపీకృష్ణ, మధు తదితరులు పాల్గొన్నారు.

➾ దర్గామిట్టలోని ఐటీడీఏ జిల్లా కార్యాలయంలో జెండా వందనాన్ని ప్రాజెక్ట్ పీఓ మల్లికార్జునరెడ్డి చేశారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పుస్తకాలను అందజేశారు. డీటీడబ్ల్యూఓ పరిమళ, ఏఎంఓ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

➾ నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో డీఎస్డీఓ యతిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

➾ ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో కార్యక్రమాన్ని వివేకానంద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పదో తరగతిలో మొదటి మూడు ర్యాంకులను సాధించిన సుంకు చెంగన్న మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. అధ్యక్షుడు చింతల అమరేంద్రరెడ్డి, బెజవాడ సునీల్‌రెడ్డి, డాక్టర్ ఎమ్మెస్ రెడ్డి, అసోసియేషన్ కార్యదర్శి పొన్నం రవీంద్ర, సుబ్బరాజు, స్వర్ణ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

➾ ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కిలారి శ్రీనివాసులునాయుడు, కార్యదర్శి గువ్వల నారాయణరెడ్డి, కోశాధికారి మాగంటి ప్రసాద్, ఎలక్టెడ్ గవర్నర్ నలుబోలు బలరామయ్యనాయుడు, నసీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

➾ ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బెజవాడ సునీల్‌రెడ్డి, అధ్యక్షుడు పాబోలు సత్యనారాయణ, సెక్రటరీ స్నేహ సురేష్, కోశాధికారి రఘురామనాయుడు, వేలూరు రంగారావు, కనకట్ల రఘురామ్ ముదిరాజ్, బుర్రా వెంకటేశ్వర్లుగౌడ్, దద్దోలు రమణయ్య, సోంపల్లి రఘురామనాయుడు, అనంతరామారావు తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు సిటీ: నగరంలోని ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్డీఓ అనూష.. రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీఓ శైలేంద్రకుమార్, ఎంఈఓ మురళీధర్, డిప్యూటీ ఎంపీడీఓ వెంకటరమేష్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(పొగతోట): నగరంలోని జెడ్పీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ ఎగురవేశారు. మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేశారు. జెడ్పీ సీఈఓ మోహన్‌రావు తదితరులు పల్గొన్నారు.

➾ డ్వామా కార్యాలయంలో కార్యక్రమాన్ని పీడీ గంగభవానీ ఆధ్వర్యంలో నిర్వహించారు.

➾ డీఆర్డీఏ కార్యాలయంలో పీడీ నాగరాజకుమారి.. ఐసీడీఎస్ కార్యాలయంలో పీడీ హేనాసుజన్.. జిల్లా పౌరసరఫరాల శాఖ కార్యాలయంలో డీఎస్ఓ విజయకుమార్.. జిల్లా పౌరసరఫరాల సంస్థ కార్యాలయంలో డీఎం అర్జున్‌రావు ఆధ్వర్యంలో కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

నెల్లూరు (లీగల్): జిల్లా కోర్టు ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

➾ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటసునీల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ పరిశీలించారు. అనంతరం రక్తదానం చేశారు. అదనపు జిల్లా జడ్జిలు గీత, సరస్వతి, తేజోవతి, శ్రీనివాసరావు, సోమశేఖర్, నిఖిత, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి వాణి తదితరులు పాల్గొన్నారు.

➾ నెల్లూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పులిమి అయ్యప్పరెడ్డి, ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుడు వేనాటి చంద్రశేఖర్‌రెడ్డి, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జల్లి పద్మాకర్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, కార్యదర్శి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు (టౌన్): వెంకటేశ్వరపురంలోని ప్రభుత్వ బాలుర పాలిటెక్నిక్ కళాశాలలో జాతీయ జెండాను ప్రిన్సిపల్ రామారావు ఎగురవేశారు. అనంతరం వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

➾ నగరంలోని డీకేడబ్ల్యూ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ క్యాడెట్లు వివిధ ప్రదర్శనలను నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ప్రిన్సిపల్ గిరి తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(అర్బన్): వెంకట్రామాపురంలోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ మోహన్‌రెడ్డి, సీనియర్ మేనేజర్లు బాలాజీ, కిరణ్, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని విద్యుత్ భవన్‌లో జాతీయ పతాకాన్ని ఎస్ఈ విజయన్ ఎగురవేశారు. ఉత్తమ ప్రతిభ చూపిన వారికి ప్రశంసపత్రాలను అందజేశారు.

➾ గాంధీబొమ్మ సెంటర్‌లోని డీసీసీబీలో నిర్వహించిన కార్యక్రమంలో బ్యాంక్ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి, సీఈఓ శ్రీనివాసరావు, డీసీఓ గుర్రప్ప, డీసీఏఓ తిరుపాల్‌రెడ్డి, జీఎం సరిత తదితరులు పాల్గొన్నారు.

➾ 54వ డివిజన్‌లోని అమ్మ అంధుల అక్షర దీపం ఇన్‌స్టిట్యూట్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం దివ్యాంగులకు దుస్తులను అందజేశారు. సుబ్బారావు, ప్రసాద్, సనావుల్లా, జక్కావుల్లా, అలియా, శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

➾ ఇందిరా భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తలారి బాలసుధాకర్, నేతలు సుధీర్, సంజయ్‌కుమార్, అల్లావుద్దీన్, రెహమాన్, సుజాత, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.


గౌరవ వందనం చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్


విద్యుత్ భవన్‌లో..


కస్తూరిదేవి స్కూల్లో..


ఆర్డీఓ కార్యాలయంలో..


పాలిటెక్నిక్ కళాశాలలో..


ఇరిగేషన్ కార్యాలయంలో..


సంతపేట పోలీస్‌స్టేషన్లో..


జనహిత – వాత్సల్యలో..



కార్పొరేషన్ కార్యాలయంలో..


ఏపీజీబీ ప్రాంతీయ కార్యాలయంలో..

జయహే.. జగన్మాత


రంగనాథస్వామి ఆలయంలో వరలక్ష్మీ వ్రతం


రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో..

నెల్లూరు(బృందావనం): శ్రావణ మాస నాలుగో శుక్రవారాన్ని పురస్కరించుకొని నగరంలోని వివిధ ఆలయాల్లో జగన్మాతకు విశేష పూజలను నిర్వహించారు. మహిళలు విశేషంగా తరలివచ్చారు.

➾ రాజరాజేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి సామూహిక లక్ష కుంకుమార్చనను నిర్వహించారు. పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకుడు సూరావఝుల రఘురామ్మూర్తి ఆధ్వర్యంలో జరిపారు. తొలుత అంతరాలయంలో పూలంగిసేవను నిర్వహించారు. అనివెట్టి మండపంలో అమ్మవారు రాజరాజేశ్వరిగా దర్శనమిచ్చారు. ఐదు వేల మందికి అన్నప్రసాదాన్ని అందజేశారు. ఉభయకర్తలుగా కాకులూరు వసంతకుమార్, కర్పగవల్లి దంపతులు వ్యవహరించారు. వేదపారాయణం, సంధ్యామేళం, కుంభహారతులు, పల్లకిసేవను సాయంత్రం నిర్వహించారు. ఈఓ కోవూరు జనార్దన్‌రెడ్డి పర్యవేక్షించారు.

➾ స్టోన్‌హౌస్‌పేటలోని కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో శ్రీలక్ష్మీ కుబేర పూజను నిర్వహించారు. ఉభయకర్తలుగా శేగు షణ్ముఖరావు, వాణి, శేగు మహేంద్రకుమార్, రాజ్యలక్ష్మి దంపతులు వ్యవహరించారు. అమ్మవారు పసుపు, పూలతో ప్రత్యేకాలంకారంలో కటాక్షించారు. అనంతరం వెండి రథంపై ప్రాకారోత్సవాన్ని నిర్వహించారు. 108 మంది మహిళా భక్తులకు సౌభాగ్య పసుపు, కుంకుమ, గాజులను అందజేశారు. ఉభయకర్తలుగా పైడిమర్రి రంగనాథ్, భారతి దంపతులు తదితరులు వ్యవహరించారు. దేవస్థాన కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు శేగు షణ్ముఖరావు, ప్రధాన కార్యదర్శి నిచ్చెనమెట్ల చిరంజీవి, కోశాధికారి ఉమ్మెన జనార్దన్, గౌరవ సలహాదారులు ఆంజనేయులు, జయప్రకాష్, కిశోర్, బ్రహ్మయ్య తదితరులు పర్యవేక్షించారు.

➾ సింహపురి గ్రామదేవత ఇరుకళల పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారు విశేషాలంకారంలో దర్శనమిచ్చారు. సామూహిక కుంకుమార్చన, పూలంగిసేవ, చందనాలంకారం, గణపతి, శ్రీరుద్ర, మహాలక్ష్మీ హోమాలు తదితరాలను నిర్వహించారు. ఉభయకర్తలుగా వెంకటరమణయ్య, సుప్రియ, గంగిశెట్టి సాయికుమార్, నిధి దంపతులు వ్యవహరించారు. ఈఓ విరుపావఝుల గిరికృష్ణ పర్యవేక్షించారు.

➾ తల్పగిరి రంగనాథస్వామి దేవస్థానంలో వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. అన్నప్రసాదాన్ని అందజేశారు. ఉభయకర్తలుగా గోలి దశరథరామారావు, జ్యోతి దంపతులు వ్యవహరించారు. ఈఓ ఆళ్ల శ్రీనివాసరెడ్డి పర్యవేక్షించారు.

➾ బాలాజీనగర్‌లోని సీతారామస్వామి మందిరంలో సీతామహాలక్ష్మి అమ్మవారు ధనలక్ష్మిగా దర్శనమిచ్చారు. రూ.రెండు లక్షల కరెన్సీతో అమ్మవారిని అలంకరించారు. ఉభయకర్తలుగా చందలూరి నాగేంద్ర కుటుంబసభ్యులు వ్యవహరించారు. మందిర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మస్తాన్‌రావు, వెంకటరత్నం, కోశాధికారి శివప్రసాద్, వాకాటి నరసయ్య త్యాగరాజ కల్యాణ మండప కమిటీ అధ్యక్షుడు అమరా మోహన్‌రావు, స్వామి హనుమంతరావు తదితరులు పర్యవేక్షించారు.

➾ పప్పులవీధిలోని ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో సీతాదేవి, సువర్చలాదేవి అమ్మవార్లకు లక్ష కుంకుమార్చనను నిర్వహించారు.

➾ మూలాపేటలోని భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వరాలయంలో లక్ష కుంకుమార్చనను నిర్వహించారు. పల్లకిసేవ, ఊంజల్‌సేవను వేడుకగా చేపట్టారు. ఉభయకర్తలుగా మద్దిన విశ్వనాథం దంపతులు వ్యవహరించారు.


సీతారామస్వామి మందిరంలో..


కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో..


మూలస్థానేశ్వరాలయంలో..

ఎమ్మెల్సీ మేరిగకు పరామర్శ



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ తండ్రి మేరిగ ఆనందరావు మృతి చెందారు. ఈ క్రమంలో రాపూరులో ఆయన పార్థీవదేహానికి మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర మహిళా విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత నివాళులర్పించారు.

ఓవరాల్ చాంపియన్‌గా నెల్లూరు సర్కిల్



నెల్లూరు(వీఆర్సీసెంటర్): ఎస్పీడీసీఎల్ పరిధిలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన పోటీల్లో నెల్లూరు జిల్లా సర్కిల్ క్రీడాకారులు క్యారమ్స్, కబడ్డీలో ప్రథమ.. క్రికెట్‌లో ద్వితీయ.. హాకీ, బ్యాడ్మింటన్‌లో తృతీయ స్థానాన్ని సాధించి ఓవరాల్ చాంపియన్లుగా నిలిచారు. వీరిని ఎస్ఈ విజయన్ అభినందించి.. షీల్డులు, సర్టిఫికెట్లను అందజేశారు. ఈఈలు శేషాద్రిబాలచంద్ర, పరంధామయ్య, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి, అకౌంట్స్ ఆఫీసర్ విజిత, జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ కుమార్‌వేలు తదితరులు పాల్గొన్నారు.

ఘన సన్మానం

నెల్లూరు(పొగతోట): జిల్లా అధికారుల నుంచి అవార్డును అందుకున్న జెడ్పీ సీఈఓ మోహన్‌రావును కార్యాలయంలో చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ శుక్రవారం సత్కరించారు. పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నేత లక్కాకుల పెంచలయ్య, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘ నేత భీమిరెడ్డి, మాబాషా సన్మానించారు. సుబ్రహ్మణ్యం, రవికుమార్, వాసుదేవరావు, వర్మ, రజాక్, విజయరాణి, వసంతమ్మ, ముజీబ్, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.